

9న ఆత్మకూరుకు ఐదుగురు మంత్రులు రాక

ప్రజాశక్తి-నెల్లూరు : ఆత్మకూరు పట్టణంలో ఈనెల 9న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు ఐదుగురు మంత్రులు, పార్లమెంటు సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు. ఈ మేరకు మంత్రుల పర్యటన ఖరారైంది. జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఫరూక్, రాష్ట్ర పురపాలక, పట్టణా భివద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ, రాష్ట్ర బిసి సంక్షేమశాఖ మంత్రి సవిత, రాష్ట్ర రహదారులు, భవనములశాఖ మంత్రి బిసి జనార్దన్‌రెడ్డి, నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఈనెల 9న ఆత్మకూరుకు విచ్చేయనున్నారు. 9వ తేదీ ఉదయం 9.30 గంటలకు ఆత్మకూరు టిడ్కో గహ సముదాయంలో శ్రీ సీతారాములు స్వామివారి ఆలయానికి భూమిపూజ, ఉదయం 10.30 గంటలకు పంచాయతీరాజ్ అతిథిగహ నిర్మాణానికి శంకుస్థాపన, 11 గంటలకు ఆర్అండ్‌బి అతిథిగహం ప్రారంభోత్సవం, 11.30 గంటలకు నూతన బీసీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల ప్రారంభోత్సవం కార్యక్రమాల్లో మంత్రులు పాల్గొంటారు.

ఆనం రామనారాయణరెడ్డి

వెట్టి చాకిరీ నిర్మూలన చట్టాలపై అవగాహన

కలెక్టర్ ఓ ఆనంద్

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలో పరిశ్రమలు ఎక్కువగా ఉన్నందున వెట్టి చాకిరి నిర్మూలన చట్టాలపై అవగాహన అవసరం అని, వెట్టి చాకిరి వ్యవస్థలోని కార్మికులను గుర్తించడంలో అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని కలెక్టర్ ఒ.ఆనంద్ అన్నారు.ఈనెల 9 న వెట్టి చాకిరి వ్యవస్థ నిర్మూలన దినోత్సవ సందర్భంగా జిల్లా స్థాయి అధికారులకు వెట్టి చాకిరి నిర్మూలన చట్టంపై అవగాహన కొరకు సాంఘిక సంక్షేమ శాఖ, ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ ప్రతినిధులు శ్యామ్, గంటా ప్రియాంక ఆధ్వర్యంలో కార్యశాల (వర్క్ షాప్) నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ కనీస వేతనం చెల్లించకపోవడమే కాకుండా శారీరక శ్రమను దోచుకోవడం, ఆర్థిక స్వేచ్ఛను హరించడం కూడా వెట్టిచాకిరీ కిందకు వస్తాయన్నారు. వెట్టి చాకిరి వ్యవస్థలోని కార్మికులను గుర్తించడంలో అధికారులు ముఖ్య పాత్ర పోషించాలన్నారు. ఇందుకు అవసరమైన శిక్షణ జిల్లా స్థాయిలో పొంది, అనంతరం డివిజనల్ స్థాయిలో, మండల స్థాయిలోని అధికారులకు అవగాహన కల్పించాలన్నారు. అసోసియేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సంస్థ ప్రతినిధి షేక్ బషీర్ , సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణి , కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ , ఆర్డీవోలు అనూష, పావని, వంశీకష్ణ, డిప్యూటీ లేబర్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డిఎంహెచ్ఒ డాక్టరు సుజాత, డిఆర్డిఎ, హౌసింగ్ పీడీలు నాగరాజు కుమారి , వేణు గోపాల్ ఉన్నారు.

9th February 2025

మాట్లాడుతున్న కలెక్టర్ ఓ ఆనంద్

ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు

ప్రజాశక్తి-నెల్లూరు

నగర పాలక సంస్థ పరిధిలో అపరిశుభ్రంగా ఉన్న ఖాళీ స్థలాలను గుర్తించి జంగిల్ క్లియరెన్స్ కోసం ఆయా స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేయాలని కమిషనర్ సూర్య తేజ సిబ్బందిని ఆదేశించారు.పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా గురువారం స్థానిక 33వ డివిజన్ నేతాజీ నగర్, వెంగళ్ రావు నగర్ పరిసర ప్రాంతాల్లో కమిషనర్ పర్యటించారు. చెత్త సేకరణ వాహనాల ద్వారా ప్రచారం నిర్వహించి ఖాళీ స్థల యజమానులు వారి ప్రాంగణాలను శుభ్రం చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఖాళీ స్థలాలలో అవసరమైన జంగల్ క్లియరెన్స్ చేయించి, సమాంతరంగా మట్టిని చదునుచేసి పిల్లలు ఆడుకునేందుకు వీలుగా అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. భూగర్భ డ్రైనేజీ పనులను డివిజన్ పరిధిలో వేగవంతం చేసి ప్రతి ఇంటినుంచి డ్రైనేజ్ కనెక్షన్ తీసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం స్థానిక వెంగళరావు నగర్ లోని అన్న క్యాంటీన్ కమిషనర్ సందర్శించి ప్రజలకు అందిస్తున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ. రామ్ మోహన్ రావు, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య, డిప్యూటీ కమిషనర్ చేన్నుడు, రెవెన్యూ అధికారి ఇ నాయతుల్లా,ఇంజనీరింగ్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్ విభాగాల అధికారులు,స్థానిక నాయకులు హజరత్ నాయుడు ఉన్నారు.

నీటి వనరుల నిర్వహణపై శిక్షణ

ప్రజాశక్తి -గుడ్లూరు

మండలంలో ఈనెల చివరి వారం నుంచి నీటి వనరులు సామర్థ్యంపై శిక్షణ తరగతులు స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ స్వర్ణ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయానికి చెందిన డి ఎస్ఒ కె శ్రీనివాసరావు, గుడ్లూరు తహశీల్దార్ కార్యాలయానికి చెందిన యేసు రామకష్ణారావు, నీటి వనరులు సర్వే పై అవగాహన కల్పించారు. మండలంలోని చెరువులు. కుంటలు నేలబావులు బోరు బావులు గొట్టపు బావులు తదితర నీటి ఓనర్లపై సర్వే నిర్వహించారు. వీటి ఆధారంగా రైతులు ఎయే పంటలు పండించాలో నిర్ణయించి రైతులకి అవగాహన కల్పిస్తామని అధికారులు తెలిపారు.

వేణుగోపాల్‌కు 'బుర్రా' అభినందనలు

ప్రజాశక్తి - లింగసముద్రం

కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గ అనుబంధ విభాగం వైఎస్ఆర్‌టియుసి అధ్యక్షులు మట్టే వేణుగోపాల్ యాదవ్‌ను నియమించారు. ఈ సందర్భంగా ఆయన గురువారం కందుకూరు వైసిపి ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్‌ను కలిసి కతజ్ఞతలు తెలిపారు. పార్టీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డికి, జిల్లా వైసిపి అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డికి కతజ్ఞతలు తెలిపారు. మండలంలో తన సేవలను గుర్తించి నియోజకవర్గం విభాగం వైఎస్ఆర్‌టియూసి అధ్యక్షులుగా నియమించేందుకు సహకరించిన ఎంపిపి పెన్నా కష్ణయ్యకు,జిల్లా విభాగం అధ్యక్షులు పిచ్చపాటి తిరు పతిరెడ్డికి, జెడ్‌పిటిసి డాక్టర్ చెన్ను నళిని పద్మ, మండల పార్టీ అధ్యక్షులు నోటి వెంకటేశ్వరరెడ్డికి కతజ్ఞతలు తెలిపారు.మండలంలో వైసిపి అభివద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

వేణుగోపాల్‌ను అభినందిస్తున్న 'బుర్రా'

మద్దతు ధర కల్పనకు చర్యలు

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాట్లు -జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లాలో వరి పంట కోతలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రతి రైతుకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వపరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జాయింట్ కలెక్టర్ కె కార్తీక్ చెప్పారు. గురువారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోళ్లపై రైతు సంఘాల నాయకులు, రైతులతో జెసి సమావేశం నిర్వహించారు. రైతు సంఘాల నాయకులు పలు సమస్యలను జెసి దష్టికి తీసుకొచ్చి పరిష్కరించాలని విన్నవించారు. ప్రధానంగా రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కల్పించాలని, రైతుసేవా కేంద్రాల్లోనే తేమ శాతం నిర్ధారించి, ఆ ధాన్యాన్ని మిల్లర్లు తీసుకునేలా చూడాలన్నారు. లోడింగ్ సమయంలో ఎక్కువసేపు వేచి ఉండకుండా చూడాలని కోరారు. ధాన్యం డబ్బులను కూడా ప్రభుత్వం ఆలస్యం లేకుండా వెంటనే చెల్లించేలా చర్యలు చేపట్టాలని కోరారు. గత ప్రభుత్వం హమాలీ, రవాణా ఖర్చులను రైతులకు చెల్లించలేదన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రైతులు సూచించిన అన్ని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడ్తామన్నారు. జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి, సివిల్ సప్లయిస్ డిఎం వెంకటరమణ, రైతు సంఘ నాయకులు కోటిరెడ్డి, మల్లారెడ్డి, రాధాకృష్ణమనాయుడు, శ్రీనివాసులు, వెంకటరమణయ్య, వెంగయ్య పాల్గొన్నారు.

SPSR NELLORE

మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్

'ఆపరేషన్ గ్రీన్స్' ప్రాజెక్టులపై లోకసభలో 'వేమిరెడ్డి' ప్రశ్న

ప్రజాశక్తి -నెల్లూరు :ప్రధానమంత్రి కిసాన్ సంపద యోజన పథకం కింద దీర్ఘకాలిక లక్ష్యంతో ఆపరేషన్ గ్రీన్స్‌లో భాగంగా సముద్ర రంగంలో రొయ్యలకు సంబంధించి రూ. 158 కోట్ల అంచనా వ్యయంతో 2 ప్రాజెక్టులను నవంబర్ 2022లో జిల్లాలో ఏర్పాటు కు కేంద్రం ఆమోదించిందని, ఆ ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితి ఏంటని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ మేరకు గురువారం లోక్‌సభలో ఆయన పలు అంశాలపై ఆరా తీశారు.ఆమోదించబడిన ప్రాజెక్టుల్లో ఒకటి పూర్తయిందనేది వాస్తవమేనా, అలా అయితే రెండో ప్రాజెక్టు స్థితిగతులేంటని, ప్రాజెక్టు ఎప్పటికి పూర్తవు తుందో తెలియజేయాలన్నారు. ఎంపి వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర ఆహార శుద్ధి పరిశ్రమల శాఖ సహాయ మంత్రి రవ్‌నీత్ సింగ్ లిఖితపూర్వకంగా సమాధాన మిచ్చారు.

వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ ఎం రవికుమార్

విద్యార్థులు నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి

ప్రజాశక్తి-కందుకూరు :పట్టణంలోని టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఇంటర్ కళాశాలల సిబ్బందికి, విద్యార్థులకు 'ఓపెన్ డే'కార్యక్రమం నిర్వహించారు. టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని సౌకర్యాలు, విద్యార్థుల నైపుణ్యాల మెరుగుదల కోసం చేపడుతున్న కార్యక్రమాలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవికుమార్ వివరించారు. తమ కళాశాలలో అత్యున్నత విద్యార్హతలు గల అధ్యాపకులు, మెరుగైన అవస్థాపన సౌకర్యాలు, లేబోరేటరీ సౌకర్యాలు, విశాలమైన క్రీడాస్థలం ఉన్నాయన్నారు. విద్యార్థులను ఉద్యోగాలకి సిద్ధం చేసి తమ కళాశాల నుంచి పంపడం తమ లక్ష్యమని ప్రిన్సిపాల్ ఈ సందర్భంగా వివరించారు.ప్రిన్సిపాల్ ప్రజెంటేషన్ తర్వాత జూనియర్ కళాశాల సిబ్బంది డిగ్రీ కళాశాల ప్రాంగణ మంతా కలియతిరిగి కళాశాలలో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. కందుకూరు, పొన్నలూరు, శింగరా యకొండ, టంగుటూరు, చుండి, వలేటివారిపాలెం జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ అధ్యాపకులు పాల్గొన్నారు. టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండల నరేంద్ర, అధ్యాపకులు డాక్టర్ కే సుజాత, డాక్టర్ కె వి పద్మావతి, డాక్టర్ పి రాజగోపాల్ ,డాక్టర్ ఎన్వి శ్రీహరి ఉన్నారు.

తాగునీటి సరఫరా చేయాలి

ప్రజాశక్తి-కందుకూరు

పట్టణంలోని 25 వ వార్డు కేసరగుంట కాలనీ, ఎన్టీఆర్ నగర్ ప్రాంతాలకు మంచినీటి సరఫరా సక్రమంగా జరగడం లేదు. దీనిపై అధికారులు పట్టించుకోవడం లేదు. గత వారం రోజులుగా అరాకొరగా కుళాయిల్లో మంచినీరు సరఫరా అవుతోంది. పూర్తిస్థాయిలో రక్షిత మంచినీటి పథకం నుంచి నీరు. సరఫరా కాకపోవడంతో ఆ ప్రాంతంలో నివసించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదనే విషయాన్ని మున్సిపల్ అధికారులు దష్టికి తీసుకుపోయినప్పటికీ సమస్య పరిష్కారం లేదని ఆ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. ఉన్న కొద్దిపాటి మంచినీటి సదుపాయం కొళాయిలే కావడంతో నీరు లేక నివసిస్తున్న ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వెంటనే సమస్య పరిష్కరించాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

నులి పురుగుల నివారణకు చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు :పిల్లల ఆరోగ్యం మెరుగుపడి వారి మానసిక, శారీరక అభివద్ధికి నులిపురుగుల నిర్మూలన మాత్రలు ఉపయోగపడతాయని కలెక్టర్ ఒ. ఆనంద్ తెలిపారు. ఈ నెల 10 న జాతీయ నులిపురుగుల నిర్ములన దినోత్సవం సందర్భంగా గురువారం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అంగన్‌వాడీలు, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాలల్లోని 19 సంవత్సరాల వయసు లోపు పిల్లలందరికీ ఈ మాత్రలు సోమవారం అందించాలన్నారు. ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవడం వల్ల పిల్లల్లో రక్తహీనత తగ్గి, ఆకలి పెరిగి, పోషకాలు మెరుగుపడి చదువులపై ఆసక్తి కలుగుతుందన్నారు. వారి శారీరిక, మానసిక పురోభివద్ధికి అవకాశం ఉంటుందన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుజాత, డి సి హెచ్ ఎస్ రమేష్ నాథ్, డీఈవో బాలాజీ రావు, సమగ్ర శిక్ష ఏపీవో వెంకట సుబ్బయ్య, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి పరిమళ ఉన్నారు.

పంట దిగుబడులు పెంచేందుకు కార్యాచరణ

జాతీయ వాణిజ్య పంటల పరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఎం శేషు మాధవ్

ప్రజాశక్తి-కందుకూరు

కెవికె శాస్త్రవేత్తలు తమ కార్యాచరణను రైతుల సమస్యలకు పరిష్కారాలను చూపడం, దిగుబడులు, నికర ఆధాయం పెంచేవిదంగా తయారు చేసుకోవాలని జాతీయ వాణిజ్య పంటల పరిశోధన సంస్థ రాజమండ్రి డైరెక్టర్ డాక్టర్ ఎం శేషు మాధవ్ పేర్కొన్నారు. కందుకూరు పట్టణ పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం, పొగాకు పరిశోధనా స్థానాన్ని డాక్టర్ ఎం శేషు మాధవ్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజమండ్రి కేంద్రంగా ఉన్న కేంద్ర పొగాకు పరిశోధన సంస్థ (సి.టి.ఆర్.ఐ.) పేరును భారత ప్రభుత్వం జాతీయ వాణిజ్య పంటల పరిశోధన సంస్థగా జనవరిలో నామకరణం చేసిందన్నారు. . పొగాకుతోపాటు మిరప, పసుపు, అశ్వగంధ, ఆముదం పంటలు పరి శోధనలనకు జోడించినట్లు తెలిపారు. ఈ 5 పంటలలో కోతానంతర ప్రాసెసింగ్, విలువ జోడింపు, ఎగుమతులు, దిగుమతులపై ప్రత్యామ్నాయాలను కనుగొనడంపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కెవికె సీనియర్ శాస్త్రవేత్త హెడ్ డా. జి. ప్రసాద్ బాబు కేవీకే యొక్క కార్యక్రమాలను డైరెక్టర్‌కి వివరించారు. శాస్త్రవేత్తలు గంగాధర్, జ్యోతి, వెంకటేష్, వివేక్, శ్రీరంగ, మయాంక్, నీహారిక, సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శేషు మాధవ్

కీటక జనిత వ్యాధుల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లా వ్యాప్తంగా కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా నివారించేందుకు, ప్రజలకు ఈ వ్యాధులపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా మలేరియా అధికారి హుస్సేనమ్మ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డిఎంఒ చాంబర్‌లో జిల్లాలోని సబ్ యూనిట్ ఆఫీసర్లకు జిల్లా మలేరియా అధికారి ఆధ్వర్యంలోమాసాంతపు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో డెంగ్యూ ,చికెన్ గునియా , మలేరియా పాజిటివ్ కేసులు వచ్చిన ప్రాంతాల్లో తీసుకొనవలసిన నివారణ చర్యలు గురించి అవగాహన కలగజేశారు అదేవిధంగా కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా తీసుకొనవలచిన ముందస్తు చర్యలపై దష్టి సారించాలని సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో కేసులు నమోదు నమోదవుతున్న దష్ట్యా క్వాలిటీగా చర్యలు తీసుకొని కొత్త కేసులు నమోదు కాకుండా జాగ్రత్త వహించాలన్నారు. కార్యక్రమంలో సహాయ మలేరియా అధికారి వి నాగార్జున రావు, జిల్లాలోని సబ్ యూనిట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న హుస్సేనమ్మ

క్రీడా టోర్నమెంట్‌లో విజయకేతనం

ప్రజాశక్తి-కావలి

కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ (వి.ఎస్.యు) ప్రాంగణంలో నిర్వహించిన ఇంటర్-కాలేజియేట్ స్టాఫ్ పురుషులు, మహిళల క్రీడా టోర్నమెంట్ గురువారం ఘనంగా ముగిసింది. వివిధ కాలేజీల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్. విజయ భాస్కర రావు ముఖ్య అతిథిగా హాజరై, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "క్రీడలు శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచ డమే కాకుండా,జట్టు సహకారాన్ని పెంపొందించేందుకు, ఒత్తిడిని తగ్గించేందుకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటాయన్నారు. స్టాఫ్ కోసం నిర్వహించిన ఈ టోర్నమెం ట్ వారు తమ ప్రతిభను ప్రదర్శిం చేందుకు ఒక అద్భుతమైన వేదిక గా నిలిచింది." అని పేర్కొన్నారు .కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె. సునీత, ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. హనుమా రెడ్డి, డాక్టర్ సి. హెచ్. వెంకటరాయులు, డాక్టర్ ఏ. ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

IKRAMA SIMHAPURI UNIVERSITY
PUMA
PUMA

బాధితులకు 'మాలేపాటి' పరామర్శ

ప్రజాశక్తి-కావలి

కావలి రూరల్ మండలం, అన్న గారిపాలెం పంచాయతీ, వెంకటేశ్వర పాలెం గ్రామ వాస్తవ్యులు మామిడి సోంబాబు, మామిడి మాధవి యాక్సిడెంట్ కు గురై నెల్లూరులోని మెడికవర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు గురువారం హుటాహుటిన హాస్పిటల్ కి వెళ్లి ఇరువురిని పరామర్శించారు. వారి దయనీయ పరిస్థితిని గమనించి, వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందేలా..ఆరోగ్యశ్రీ వర్తించేలా చేసి, వారి కుటుంబ సభ్యులకు నేనున్నానంటూ ధైర్యం చెప్పారు.

పరామర్శిస్తున్న మాలేపాటి సుబ్బానాయుడు

సూర్య ఘర్ పథకంపై అవగాహన

ప్రజాశక్తి -నెల్లూరు

సరస్వతి నగర్ సబ్ స్టేషన్‌లో సూర్య ఘర్ పథకం పై వినియోగదారులకు అవగాహనా కార్యక్రమం డైకస్ రోడ్డు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్. లక్ష్మీ భాయ్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాజేంద్ర నగర్ సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్ హాజరయ్యారు. సోలార్ విద్యుత్ వినియోగం వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయని ప్రతి ఒక్క వినియోగదారుడు సోలార్ విద్యుత్ పై అవగాహన కల్పించు కోవాలని, సోలార్ విద్యుత్తు వినియోగం వల్ల మన నెలసరి బిల్లు పూర్తిగా తగ్గించుకోవచ్చని తెలిపారు. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మీ భాయ్, సౌత్ ఎర్న్ గ్లోబల్ ఎనర్జీ వెండర్స్ పాల్గొన్నారు.

వ్యాధి నిరోధక టీకాలు

ప్రజాశక్తి -నెల్లూరు

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి వారి కార్యాలయంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ సుజాత ఆధ్వర్యంలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం గురించి జిల్లా పరిధిలోని ప్రాథమిక, అర్బన్ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ,సూపర్వైజర్ స్టాఫ్, అర్బన్ పరిధిలోని కమ్యూనిటీ ఆర్గనైజర్లు కు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి, సెప్టెంబర్ నెలలో హెడ్ కౌంట్ సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ సుజాత, ఆదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఖాదరవల్లి పాల్గొన్నారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-కావలి

భార్య కాపురానికి రాలేదన్న మనస్థాపం చెంది గోళ్ళ బ్రహ్మయ్య(26) గురువారం ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. కావలి రూరల్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కావలిమండలంలోని ముసునూరు గ్రామానికి చెందిన గోళ్ల శీనయ్య కుమారుడైన బ్రహ్మయ్య సుమారు 4 నెలల కిందట పాటూరి రఘు కుమార్తె అయిన హాసినిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. బ్రహ్మయ్య భార్య హాసిని అలిగి,ఆమె తల్లిదండ్రులు ఇంటికి వెళ్లింది. హాసిని ఇంటికి రాకపోయేసరికి మనస్థాపం చెంది గురువారం మధ్యాహ్నం ఇంట్లో ఉరివేసుకొని చనిపోయినట్లు తెలిపారు. బ్రహ్మయ్య తండ్రి సీనయ్య కావలి రూరల్ పోలీస్ స్టేషన్‌లో రిపోర్టు ఇచ్చారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ఎరువులు వేలం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో గల ఇంటిగ్రేటెడ్ అగ్రిటెస్టింగ్ ల్యాబ్‌లోని ఎరువుల వేలం కార్యక్రమం వ్యవసాయం సహాయ సంచాలకులు పి అనసూయ ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఏప్రిల్ 2021 నుండి మార్చ్ 2024 దాకా పరీక్ష చేయబడి నాణ్యమైనవిగా నిర్ధారించబ డిన ఎరువులను వేలంపాట నిర్వహించమని ఆమె పేర్కొన్నారు. రైతులు సిహెచ్ ప్రభాకర్ అనే రైతు గరిష్టంగా 850 రూపాయలు పాడినందున అతనికి ఎరువులను 93.7 కేజీల ఎరువులను అప్పగించినట్లు తెలిపారు. .కందుకూరు టెక్నికల్ ఏవో సిహెచ్ విఎల్ దుర్గ, ల్యాబ్ ఎఒ వి గీత ప్రకాష్ ,ఏ ఈ ఓ లు కే హర్షవర్ధన్ , ఎం హేమంత్ కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణ చైతన్య జూనియర్ కళాశాలల వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు: నెల్లూరు అనిల్ గార్డెన్స్ లో కృష్ణ చైతన్య జూనియర్ కళాశాలల (జూనియర్స్) యాన్యువల్ డే సెలబ్రేషన్స్ కృష్ణ చైతన్య విద్యాసంస్థల వ్యవస్థాపకులు, చైర్మన్ డాక్టర్ ఆర్ వి కృష్ణారెడ్డి, విద్యాసంస్థల డైరెక్టర్ రాణా ప్రమోద్ రెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి..ఈ కార్యక్రమానికి విక్రమ సింహపురి యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ విజయ భాస్కరరావు, మాజీ సిబిఐ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు... ఈ సందర్భంగా అతిథులను.. కళాశాల ప్రతినిధులు.. ఘనంగా సన్మానించారు.అకాడమిక్ పరీక్షల్లో.. రాణించిన విద్యార్థులకు.. అతిథులు.. మొమెంటోలు అందజేసి సత్కరించారు.తమ కళాశాలల వార్షికోత్సవ వేడుకలకు.. వి ఎస్ యు వైస్ ఛాన్స్ లర్ విజయభాస్కరరావు, సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ, విచ్చేయడం ఎంతో సంతోషకరమని విద్యాసంస్థల ఫౌండర్ చైర్మన్ డాక్టర్ ఆర్ వి కృష్ణారెడ్డి తెలిపారు.అనంతరం విద్యార్థులు ఆటపాటలతో అలరించారు.. విద్యార్థుల డాన్సులు.. ఎంతగానో ఆలోచించాయి. ఈ సందర్భంగా విఎస్‌యు వైస్ ఛాన్స్లర్ విజయ భాస్కర్ రావు మాట్లాడుతూ..విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి తల్లిదండ్రులకు మంచి పేరు..తీసుకురావాలన్నారు. జెడి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ఎంతోమంది మహనీయులు.. పుట్టిన జిల్లా నెల్లూరు జిల్లా అని పేర్కొన్నారు.ఎంఎల్‌సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ..తమ కళాశాల వార్షికోత్సవ వేడుకలకు.. సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ, వి ఎస్ యు వైస్ ఛాన్స్ లర్ విజయభాస్కర రావు.. విచ్చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో కళాశాల డీన్లు రామాంజనేయులు రెడ్డి, రాంగోపాల్ రెడ్డి, పాయసం రమేష్, ఏ ఒ హరి, చిరంజీవి సుధారాణి, మరియు అన్ని క్యాంపస్ ల ప్రిన్సిపల్స్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం

సచివాలయంలో ఎంపిడిఒ పరిశీలన

ప్రజాశక్తి-అనంతసాగరం: మినగల్లు గ్రామ సచివాలయాన్ని ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్ సందర్శించారు. సిబ్బంది బయోమెట్రిక్ హాజరు పరిశీలించారు. సచివాలయ ఉద్యోగులందరూ తప్పనిసరిగా బయోమెట్రిక్ హాజరు నమోదు చేయవలెనని తెలియజేశారు. జి ఎస్ డబ్ల్యు ఎస్ డైరెక్టర్ ఆదేశాల ప్రకారం బయోమెట్రిక్ హాజరు ఆధారంగా జీతాల చెల్లింపులు చేయల్సి ఉన్నందున అందరూ తప్పనిసరిగా బయోమెట్రిక్ హాజరు నమోదు చేయాలన్నారు. అనంతరం హౌస్ హోల్డ్ జియో టాగింగ్, సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలకు సంబంధించిన ఎంఎస్‌ఎం సర్వే త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా గ్రామాలలో ఇంకనూ మ్యాపింగ్ చేయాల్సిన కుటుంబాలు ఉంటే త్వరగా మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు . గ్రామపంచాయతీ నిధులను వినియోగిం చుటకు సంబంధించి జిపిడిపి ప్రణాళికలు త్వరగా రూపొందించాలని తెలిపారు. మినగల్లు గ్రామపంచాయతీ కార్యదర్శి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ

లోకస్ యాప్‌పై అవగాహన

ప్రజాశక్తి-ఉదయగిరి: ప్రభుత్వం ఏర్పాటు చేసిన లోకాస్ యాప్ పై పొదుపు సిబ్బంది జరిపే ఆర్థిక లావాదేవీలను శిక్షకులు విన్ను, పుణ్యవతి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గురువారం స్త్రీ శక్తి భవన్ లో ఎపిఎం ఖాజా రహంతుల్లా ఆధ్వర్యంలో ఆరు మండలాల పొదుపు సిబ్బందికి ఈ లోకస్ యాప్ పై శిక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షకులు పలువురు మాట్లాడుతూ పొదుపు సంఘాలు సంఘ బంధాల ద్వారా జరిగే ఆర్థిక లావాదేవీలు ఇకపై ప్రతినిది ఈ యాప్ లో జరిగే విధంగా సిబ్బందికి డిజిటల్ ప్రొజెక్టర్ తో శిక్షణిచ్చారు. ముఖ్యంగా ఇకనుండి సిబ్బంది దేశవ్యాప్తంగా పొదుపు సంఘాలకు సంబంధించిన సమావేశాలు, ఆర్థిక లావాదేవీలు లోకోస్ యాప్ ద్వారా మాత్రమే నిర్వహించేలా సిబ్బందికి శిక్షణిచ్చారు. కార్యక్రమంలో ఆరు మండలాల ఎపిఎంలు, సీసీలు, విఒఎలు పాల్గొన్నారు.

విలీనం వద్దు..పాత పద్ధతే ముద్దు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: మండల పరిధిలోని అనుమసముద్రం పేట గ్రామ పంచాయతీకి సంబంధించిన, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సయ్యద్ షా నవాజ్, పాఠశాల కమిటీ, విద్యార్థుల తల్లిదండ్రులు స్థానిక ఎంఇఒకు పాఠశాల విలీనం వద్దు అని అర్జీ అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ మండల ప్రాథమికోన్నత పాఠశాల ఉర్దూకు సంబంధించిన, మూడు నాలుగు ఐదు తరగతులను, ఆ స్కూలుకి దగ్గరలో ఉన్నటువంటి మండల ప్రాథమిక పాఠశాల హిందూ స్కూలునకు మార్పు చేస్తున్నారని విషయం తెలిసింది. ఇలా విలీనం చేయడం వల్ల ముస్లిం మైనారిటీ పిల్లలు పుట్టుకతో మాతభాష అయిన ఉర్దూ కావడం వల్ల మా పిల్లలు ఇతర స్కూల్లో చేరడం వల్ల ఆ టీచర్లు బోధించే విషయం అవగాహన కాక, స్కూలుకు సక్రమంగా వెళ్లకుండా డ్రాప్స్ గా మిగిలిపోయే అవకాశం ఉందన్నారు. ఈ స్కూలు ప్రారంభించి సుమారు 80 సంవత్సరాలు పైబడిందన్నారు. ఈ స్కూల్లో చదివిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభలు కనబరుస్తూ విద్యావంతులుగా తయారై ఉన్నారన్నారు. క్రమశిక్షణకు మారుపేరు ఉర్దూ పాఠశాలని ఈ సందర్భంగా కొనియాడారు.సెంటిమెంటును మార్చే కొత్త కొత్త నిర్ణయాలు తీసుకోవడం సరికాదని హితవు పలికారు. మా యందు దయ ఉంచి, ఒకటి నుంచి 5వ తరగతి వరకు ప్రాథమిక పాఠశాలగా ఉంచాలని ఉన్నతాధికారులను స్థానిక ఎంఇఒను కోరారు.కార్యక్రమంలో పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

MANDALA PRAJA PARISHAD UPPER PRIMARY SCHOOL
ధర్నా చేస్తున్న దృశ్యం

విద్యార్థి జీవితంలో పదవ తరగతి పునాది వంటిది..

ప్రజాశక్తి-కోవూరు: విద్యార్థి జీవితంలో పదవ తరగతి పునాది వంటిదని ఈ విషయంలోనే విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలని సెట్నల్ సిఇఒ నాగేశ్వరరావు అన్నారు. కోవూరులోని వచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత సమావేశ మందిరంలో గురువారం సెట్నల్ సహకారంతో పదవ తరగతి విద్యార్థులకు మోట ివేషన్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు ఇటువంటి మోటివేషన్ తరగతులను నిర్వహిస్తున్నామన్నారు. వీటిని వారు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలన్నారు. ఎంపీడీఓ శ్రీహరిరెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష రాసే విద్యార్థులు మానసిక ఒత్తిడి లేకుండా పరీక్షలకు హాజరు కావాలన్నారు. పరీక్షలకు ముందురోజు అర్ధరాత్రి వరకు చదవడం వంటి విషయాలను మానుకుని మెదడును ప్రశాంతంగా ఉంచుకోవాలన్నారు. మండల విద్యాశాఖ అధికారి రహీమ్ మాట్లాడుతూ ఇటువంటి అవగాహన సదస్సుల వలన విద్యార్థులు మెదడు మరింత పదును పడుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ సదస్సులను విద్యార్థినులు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలన్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఝాన్సీ రాణి, ఎంఇఒ-2 పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సెట్నల్ మేనేజర్ డి శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ ఎండీ గయాజ్ అహ్మద్, సైకాలజిస్ట్ డాక్టర్ వి. నరేష్బాబు, ఉపాధ్యాయులు గీతామాధురి, పిజికల్ డైరెక్టర్ నేవికారాణి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఇఒ నాగేశ్వరరావు

మాయమాటలకు బాలికలు మోసపోవద్దు

ప్రజాశక్తి-కోవూరు

ప్రస్తుతం సమాజంలో మాయమాటలు చెప్పేవారు ఎక్కువయ్యారని, అటువంటి వారు చెప్పే మాటలను బాలికలు గానీ, యువతులు కానీ నమ్మొద్దని ఎహెచ్‌ఎల్‌వి ఎస్‌ఐ వై. శ్రీహరి తెలిపారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గురువారం ఎస్‌పి కృష్ణకాంత్, మహిళా డీఎస్పీ సీహెచ్ రామారావు ఆదేశాల మేరకు బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఎమెన్ ట్రాఫికింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు కనుక వారికి ఇటువంటి విషయాలపై అవగాహన కల్పించేందుకు ఈ సదస్సులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎవరైనా మిమ్మల్ని సినిమా యాక్టర్ను చేస్తామంటూ మాయమాటలు చెప్తే వాటిని నమ్మి మోసపోకుండా వెంటనే 112, 1098 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు లోపు ఉన్న బాల బాలికలు అందరూ ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం పాఠశాలలో చదువుకోవాలన్నారు. ఎవరినైనా పనిలో పెట్టుకుంటే ఆ సమాచారాన్ని కూడా పై ఫోన్ నెంబర్ ద్వారా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. డబ్బు సంపాదనే ధ్యేయంగా కొంతమంది వ్యక్తులు మానవ అక్రమ రవాణా అసాంఘిక కార్యక్రమాల్లో దృష్టి సారించి అందుకు బాలికలను, మహిళలను ఒక లక్ష్యంగా పెట్టుకుంటున్నారన్నారు. ఇటువంటి. వారి పట్ల బాలికలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏదైనా అనుమానం వస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఉపాధ్యాయులు చెప్పే విషయాలను ఆకళింపు చేసుకోవాలని ఎవరైనా ప్రేమ వంటి వ్యవహారాలపై దృష్టి సారిస్తే ఈ సమయంలో వారి బతుకే అంధకారం అవుతుం దన్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీరాణి, గీతామాధురి, ఫిజికల్ డైరెక్టర్ దేవికారాణిలు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఎ.ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్‌ఐ

పొలాలకు హద్దులు చూపాలి...

ప్రజాశక్తి-ఉదయగిరి

కొత్త పల్లి యానాదులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ప్రభుత్వ మంజూరు చేసిన పట్టా పొలాలకు హద్దులు చూపి అభివృద్ధి చేయాలి యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య తెలిపారు. ఈ సందర్భంగా గురువారం మండల పరిధిలోని మండలం బండగానిపల్లె పంచాయతీ కొత్తపల్లి లో యానాదుల సంక్షేమ సంఘం బృందంతో కాలనీలో పర్యటించి 46 యానాది కుటుంబాలకు ఇళ్ల స్థలాలు లేవు. ప్రయివేటు వ్యక్తుల ఆర్ అండ్ బి స్థలాల్లో నివాసాలు ఉంటున్నారని గుర్తు చేశారు. ఆ ఇళ్ల స్థలాలను ఖాళీ చేయాలని యానాదులను బెదిరిస్తున్నారు. ఈ క్రమంలో యానాదులకు వెంటనే ఇళ్ల స్థలాలు ఇచ్చి పక్కా గహాలు కట్టించి ఇవ్వాలని కోరారు. అలాగే 14 కుటుంబాల యానాదులకు పొలాలు ఇచ్చారని అవి నేటికీ పొలాలకు హద్దులు చూపలేదని వెంటనే హద్దులు చూపి పొలాలను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తామని యానాదులకు వారు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యానాదుల సంక్షేమ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు తలపల చంద్రమౌళి మహిళా అధ్యక్షురాలు చెంబేటి ఉష నాయకులు తిరివీధి సతీష్ చంద్ర, పొట్టేళ్ల నాగరాజు సీపిఎం నాయకులు కాకు వెంకటయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గిరిజన నాయకులు

ఉచితంగా నీటి సరఫరా చేయాలి

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలో అనేక ఏరియాల్లో నివసించే పేదలకు ఉచితంగా నీటి సరఫరా చేయాలని గురువారం సిపిఎం నాయకులు మున్సిపల్ కమిషనర్ జి. శ్రావణ్ కుమార్‌కు అర్జీ సమర్పించారు. అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి పి. పెంచలయ్య మాట్లాడుతూ నీటి పన్నులు కట్టాలని, మున్సిపల్ అధికారులు పేదలకు నోటీసులు ఇస్తున్నారని, ఇంటి పన్ను, నీటి పన్ను కలిపి ఒకేసారి వేల రూపాయలు వారం రోజులలో చెల్లించాలని నోటీసులు ఇవ్వడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందన్నారు. గతంలో పేదలు నివసించే ప్రాంతాలలో వీధి కుళాయిలు ఉండేవని, వాటి ద్వారా ఉచితంగా పేదలు నీళ్లు తాగే వాళ్లన్నారు.ఈ మధ్యకాలంలో ఇంటింటికి కుళాయి వేస్తామని చెప్పి, ఉన్న వీధి కుళాయిలను తొలగించారని ఆరోపించారు. ఇప్పుడు పేదల ఇళ్లలో ఉన్న కుళాయిలకి వేల రూపాయలు నీటి పన్నులు చెల్లించాలని, పేదలకు నోటీసులు ఇవ్వడం చాలా అన్యాయమన్నారు.తెల్ల రేషన్ కార్డు ఉన్న పేదలందరికీ ఉచితంగా నీటి సరఫరా ప్రభుత్వం చేయాలని, ఇప్పటికే అధిక ధరలు, కరెంటు ఛార్జీలు పెరిగి పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలందరికీ ఉచిత నీటి సరఫరా చేయాలని, ఇంటి పన్నులు తగ్గించాలని డిమాండ్ చేశారు. తగ్గించకపోతే ప్రజా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి.మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

తరగతులను తరలించొద్దంటూ ఆందోళన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: స్థానిక మున్సిపల్ బస్టాండ్ వద్ద ఉన్న ఆది ఆంధ్ర ప్రాథమిక పాఠశాల 1 నుండి 5 తరగతులను అలాగే కొనసాగించాలని అలాకాకుండా 3,4,5 తరగతులను తరలించి విద్యార్థులను చదువులకు దూరం చేయొద్దంటూ పట్టణంలోకి ఆది ఆంధ్ర ప్రాథమిక పాఠశాల ఎదుట విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు. గురువారం పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులు మాట్లాడుతూ ఆది ఆంధ్ర ప్రాథమిక పాఠశాలలోని 3,4,5 తరగతుల పిల్లలను ఆత్మకూరు పట్టణంలోని ఎల్ ఆర్ పల్లి ప్రాథమిక పాఠశాలలో మెర్జ్ చేయాలని దానికి పేరెంట్స్ కమిటీ అనుమతి కోరుతూ మండల విద్యాశాఖ అధికారి కోరినట్లు వారు తెలిపారు. బస్టాండ్ నుండి ఎల్ ఆర్ పల్లి పాఠశాలకు విద్యార్థులు వెళ్లాలంటే ఒక కిలోమీటర్ పైగా ట్రాఫిక్ రద్దీ అంతరాయం ఉంటుందని ట్రాఫిక్ లో విద్యార్థులను పంపడం ప్రమాదకరమని కాబట్టి మా పిల్లలు బస్టాండ్ ఆది ఆంధ్ర ప్రాథమిక పాఠశాలలోనే చదువుకుంటారని లేనిపక్షంలో విద్యార్థులు చదువు నిలిపి వేసుకుంటామని విద్యార్థులు తల్లిదండ్రులు తెలిపారు.

ఆందోళన చేస్తున్న విద్యార్థులు

మాట నిలబెట్టుకున్న ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి-జలదంకి: ఉదయగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సతీమణి ప్రవీణ ఎన్నికల ప్రచారంలో అన్నవరం ఎస్టీ కాలనీవాసులకు అప్పట్లో ఇచ్చిన హామీలు నిలబెట్టుకున్నారని టిడిపి ఉదయగిరి నియోజకవర్గం రైతు విభాగం అధ్యక్షులు, సిబిఆర్ చైర్మన్ పూనూరు భాస్కర్ రెడ్డి అన్నారు . గత రెండు దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకొని ఈ కాలనీలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె పర్యటించారన్నారు. గ్రామంలో రోడ్డు సదుపాయం తాగునీటి వసతిలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు స్పందించిన ఆమె తన భర్త కాకర్ల సురేష్ అధికారంలోకి వచ్చిన వెంటనే కాలనీ అభివద్ధికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారన్నారు. అందులో భాగంగా గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి తాగునీటి వసతి ఏర్పాటుకు అవసరమైన నిధులను ఎమ్మెల్యే ద్వారా మంజూరు చేయించారు. ఈ నేపథ్యంలో గురువారం అన్నవరం ఎస్టీ కాలనీలో పూనూరు భాస్కర్ రెడ్డి సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 260 మీటర్ల రోడ్డు నిర్మాణానికి10 లక్షల రూపాయలు నిధులు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో చైతన్య రెడ్డి, వేల్పుల వేణుగోపాల్, జ్యోతి వెంకటరావు, తలపల గోపి, శివకోటయ్య, తలపల మాధవ, పొట్లూరి పెద్ద పాల్గొన్నారు.

గంజాయి అక్రమ రవాణా ముఠా గుట్టురట్టు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: గంజాయి అక్రమ అమ్మకాలు ముఠా గుట్టురట్టు చేసినట్లు ఆత్మకూరు డిఎస్‌పి వేణుగోపాల్ పేర్కొన్నారు. ఆత్మకూరు సబ్ డివిజన్ పరిధిలోని గంజాయి అమ్మకం వినియోగ దారులను గురువారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో డిఎస్‌పి వేణుగోపాల్ మాట్లాడుతూ ఎస్‌పి కృష్ణ కాంత్ ఆదేశాలతో గంజాయి పై ఆత్మకూరు పోలీసులు నిఘా పెట్టినట్లు తెలిపారు. సిఐ గంగాధర ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బృందం వినియోగదారులు అమ్మకం దారులపై నిఘా పెట్టి పట్టుకున్నట్లు తెలిపారు. గంజాయిని సేవించే షేక్ చినబాదుల్లా అనుమసముద్రంపేట, ఆత్మకూరు పట్టణానికి చెందిన సుబహా, కిసాన్ నగర్‌కు చెందిన పొన్నపురెడ్డి తరుణ్, షేక్ మౌలాలి కిసాన్ నగర్, మాల కొండారెడ్డి కిసాన్ నగర్, పల్లా మాలకొండా రెడ్డి కాకుటూరు (కలిగిరి మండలం) గంజాయిని వినియోగిస్తున్నారని తెలిపారు. వీటిని స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. వీరికి అనుమసముద్రంపేట గ్రామానికి చెందిన సయ్యద్ అబ్దుల్ మీరా మొహిద్దిన్ వీరి ఇరువురికి విక్రయించారని పేర్కొన్నారు. వీరిని పట్టుకొని వీరి వద్ద 13 ప్యాకెట్లు గంజాయి. 65 గ్రాములు, 5 సెల్ ఫోన్లు , అరకిలో ప్యాకెట్ రాల్చిన సిగరెట్లను అగ్గిపెట్టెను వీటిని విలువ రూ. లక్ష ఉంటుందని తెలిపారు. గంజాయి వినియోగం అమ్మకాలు కొనుగోలు గుట్టురట్టు చేసిన ఆత్మకూరు సిఐ గంగాధర్ , ఎస్‌ఐలు జిలానీ, సాయి ప్రసాద్, శ్రీనివాసరెడ్డిని , సిబ్బందిని అభినందించారు.

మాట్లాడుతున్న డిఎస్‌పి

పాఠశాలకు శనగలు, అలసందలు అందజేత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆత్మకూరులో సన్నిహిత సేవా సంస్థ నెల్లూరు వారి సౌజన్యంతో దాదాపు 20 వేల రూపాయల విలువచేసే అలసందలు, శనగలు మొదలగు పప్పు దినుసులను 150 కేజీలను పదో తరగతి విద్యార్థులకు అల్పాహారంగా సాయంత్రం వేళ అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సన్నిహిత సేవా సంస్థ అధ్యక్షులు జగన్మోహన్ కోశాధికారి వెంకట్రావు గౌరవాధ్యక్షులు జి.వి భాస్కర్, సీనియర్ విశ్రాంత ఉపాధ్యాయులు జి భాస్కర్ హాజరై ఫలసరుకులను ప్రధానోపాధ్యాయులకు అందించారు. ఈ విషయంలో సన్నిహిత సేవా సంస్థ లో జనరల్ సెక్రటరీగా ఉన్న కె. మధుసూదన శాస్త్రి, సన్నిహిత సేవా సంస్థ బాధ్యులను సంప్రదించి వారి సౌజన్యంతో ప్రధానోపాధ్యాయురాలు అనంతలక్ష్మి మేడం కి గురువారం ఈ వస్తువులు అందజేశారు. ప్రధానోపాధ్యాయిని అనంతలక్ష్మి సన్నిహిత సేవా సంస్థకు ధన్యవాదాలు తెలియజేస్తూ మధుసూధన శాస్త్రి పాఠశాలలో చేపట్టిన వివిధ కార్యక్రమాలను తెలియజేస్తూ అభినం దించారు. సన్నిహిత సేవా సంస్థ వారు భవిష్యత్తులో పాఠశాలకు అండదండగా నిలబడి విద్యార్థులను ప్రోత్సహించాలని కోరారు. సంస్థ సభ్యులందరూ బాధ్యులందరూ 10వ తరగతి విద్యార్థులు బాగా చదువుకోవాలని చదువే జీవితానికి శ్రీరామరక్ష అని, బంగారు భవిష్యత్తు కోసం నిరంతరం పరిశ్రమించాలని విద్యార్థులకు సందేశం ఇచ్చారు.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-కావలి: హ్యాపీ సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం నిరుపేద వికలాంగులకు కావలి పట్టణ వెంగళరావు నగర్ లోని నాగసాయి బాబా మందిరంలో దుప్పట్లు, అన్న సంతర్పణ నిర్వహించారు.శ్రీ సాయి లీలా మృతం గత గురువారం నుంచి ప్రారంభమై, ఈ గురువారం వరకు చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించి, తదుపరి వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్. ఘని బాషా మాట్లాడుతూ మంచి మనసున్న మారాజు కొండా. వెంకట్రామిరెడ్డి దాతృత్వంతో ఇంతటి మంచి కార్యక్రమం నిర్వహించి నందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాగసాయి బాబా ఆలయ కమిటీ అధ్యక్షులు కొత్తపల్లి. ప్రభాకర్ రెడ్డి, సభ్యులు బాపట్ల. గంగయ్య, బి.బాలిరెడ్డి, చేజర్ల. మాలకొండారెడ్డి, దాత. కొండా. వెంకట్రామిరెడ్డి, చెవూరు.ప్రభయ్య తదితరులు పాల్గొన్నారు.

భద్రతా మాసోత్సవాలు

ప్రజాశక్తి-సంగం: పట్టణంలో సిఐ వేమారెడ్డి, ఎస్‌ఐ రాజేష్ రోడ్డు భద్రతా మాసోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు .అందులో భాగంగా కొండ కూడలి వద్ద ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానులకు ప్రమాదాల నియంత్రణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.వారికి రోడ్డు భద్రత పై పలు సూచనలు చేశారు.రాత్రి సమయం లో రోడ్డు ప్రమాదాలు జరగకుండా ట్రాక్టర్లకు రేడియం స్టిక్కర్లు అంటించారు.ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానులు రహదారి పై తప్పనిసరిగా రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని సూచించారు.రహదారిపై ట్రాక్టర్లు అతివేగంగా నడిపరాదన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు గోల్డ్ సిల్వర్ మెడల్ అందజేత

ప్రజాశక్తి-ఉదయగిరి: మండల పరిధిలోని పుల్లాయపల్లి మండల ప్రజా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు హెచ్‌ఎం గాజులపల్లి సుబ్బారెడ్డి మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ సమ్మిట్ అసెస్మెంట్ ఎస్ ఏ - 1 పరీక్షల్లో మొదటి, ద్వితీయ, తతీయ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు గోల్డ్, సిల్వర్, బ్రౌంజ్ మెడల్స్ ను అందజేసినట్లు ఆయన తెలిపారు. విద్య పట్ల విద్యార్థులను ఈ వయస్సులో నుండే ప్రోత్సహిస్తే భవిష్యత్తు వారిదేనన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం. ఆదిలక్ష్మి దేవి ఎస్. ప్రశాంత్ కుమారి పాల్గొన్నారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వీడండి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: విధి నిర్వహణలో అలసత్వాన్ని వీడి బాధ్యతాయుతంగా పనిచేయాలని శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి, మండల పరిధిలోని దామరమడుగు ఉన్నత పాఠశాలల్లో గురువారం శాసనసభ్యురాలు ఆకస్మిక తనిఖీ చేపట్టారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సేవలకు సంబంధించి డాక్టర్లు, వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని వారిని హెచ్చరించారు. అత్యవసర వైద్య సేవల కోసం వచ్చే రోగుల సౌకర్యార్థం రాత్రిపూట డాక్టర్ల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని సిబ్బందిని ఆమె ఆదేశించారు. ఆసుపత్రిలోని అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించి వివిధ వార్డులలో రోగులకు అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అసంతప్తిగా ఉన్న అదనపు రూముల నిర్మాణ పనులను త్వరలోనే పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆసుపత్రి సిబ్బంది కొరతకు ఉన్నతాధికారుల దష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా కషి చేస్తామన్నారు. అనంతరం దామరమడుగు ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజన పథకం తీరును పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేసి రుచి, నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తరచు పాఠశాలకు వెళ్లి అక్కడి పరిస్థితులను గమనిస్తూ విద్యార్థుల చదువు, క్రమశిక్షణ ల గురించి ఉపాధ్యాయులతో చర్చించాలన్నారు. హాజరు పట్టి ప్రకారం విద్యార్థులందరూ పాఠశాలకు ఎందుకు హాజరు కాలేదని హెడ్మాస్టర్ ను ప్రశ్నించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా ప్రమాణాల పై ప్రత్యేక దష్టి సారిస్తున్నారని అందుకు అనుగు ణంగా విద్యార్థులు చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని విద్యార్థులను కోరారు. కార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, పట్టణ అధ్యక్షులు ఎం.వి శేషయ్య, కోడూరు కమలాకర్ రెడ్డి, చేజర్ల మహేష్, బెజవాడ జగదీష్, ఎంపీడీఓ శ్రీహరి, పలువురు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

పేటలో పొలంబడి

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: మండలంలోని అనుమసముద్రం గ్రామంలో వరి పైరులో మంచి వ్యవసాయ పద్ధతులు, పొలంబడి కార్యక్రమము మండల వ్యవసాయ అధికారిని టి రజిని ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు వి దేవసేనమ్మ పాల్గొని మాట్లాడారు.కార్యక్రమంలో ఏఈఓలు చిరంజీవి, వై భాగ్యలక్ష్మి, రమ, శ్రీహరి, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందన

ప్రజాశక్తి-నెల్లూరు: ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ నెల్లూరులో డీస్ ఫైనల్ ఇయర్ చదువుతున్న కుమారి ఆర్. సాయి అస్మిత విశాఖపట్నంలో జరిగిన ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ 2024-25 రాష్ట్రస్థాయిలో నిర్వహిం చిన పోటీలలో షటిల్ బ్యాడ్మింటన్ సింగిల్స్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచిచారు. ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ సిహెచ్. ఏసుదాస్, ఫిజికల్ డైరెక్టర్ కె. వెంకటేశ్వరరావు విద్యార్థిని ఆర్.సాయి అశ్రుతని అభినందించారు.

పైప్ లైన్ పనుల పరిశీలన

ప్రజాశక్తి-కావలి: కావలి పురపాలక సంఘ పరిధిలోని 30వ వార్డు, వైకుంఠపురం ఏరియాలో ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ ఎదురుగా గల నీటి సరఫరా పైపులైను లీకేజిని గురువారం కావలి పురపాలక సంఘ కమిషనరు జి.శ్రావణ్ కుమార్ పరిశీలించారు. తదుపరి ఈ పైపులైను లీకేజిని త్వరితగతిన పూర్తిచేయవలెనని ఇంజినీరింగ్ విభాగం వారికి ఆదేశాలు జారీచేశారు.

ఈ-పంట నమోదు చేసుకోవాలి.

ప్రజాశక్తి-కోవూరు: ప్రస్తుతం ఈ సీజన్లో వ్యవసాయం సాగు చేసే ప్రతి రైతూ తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకో వాలని మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి తెలిపారు. మండలంలోని వేగూరు, లేగుంటపాడు గ్రామాల్లో గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు వలు విషయాలపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను అన్ని రైతు సేవా కేంద్రాల్లో ప్రారంభం కానున్నాయని, గ్రేడ్-ఏ రకానికి క్వింటాకు 2320, పుట్టికి 19,720 రైతుకు గిట్టుబాటు అవుతుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు సుభాషిణి, చైతన్య, వంశీ పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల వెరిఫికేషన్ పారదర్శకంగా చేపట్టాలి

ప్రజాశక్తి-కోవూరు: మండలంలోని పలు ప్రాంతాల్లో గతంలో ఇచ్చిన ఇళ్ల స్థలం పైగా ఇళ్లు నిర్మాణాలు చేపట్టకుండా ఖాళీగా ఉంచారని, అటువంటి కార్యక్రమాన్ని గ్రామ రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు పారదర్శకంగా పరిశీలించాలని తహశీల్దార్ నిర్మలానందబాబా అన్నారు. కోవూరులోని తహశీల్దార్ కార్యాలయంలో గురువారం మండలంలోని గ్రామ సర్వేయర్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడారు. రీ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని యుద్ధప్రా తిప దికన చేపట్టేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో డిప్యూటీ తహశీల్దార్ సాజర్, తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ రుణాలకు దరఖాస్తులు

ప్రజాశక్తి-ఉదయగిరి: పలు రకాల కార్పొరేషన్ల సబ్సిడీ రుణాలకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ఉదయగిరి ఎంపీడీఓ అప్పాజీ, జిల్లా బీసీ కార్పొరేషన్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ అలేఖ్య తెలిపారు. గురువారంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ 2024- 2025 ఆర్థిక సంవత్సరానికి బీసీ 30 ,కాపు 5, ఈడబ్ల్యుఎస్ 9, అదనంగా జనరిక్ మెడికల్ షాప్ 1 రుణాలు మంజూరయ్యాయన్నారు. మండలంలో అర్హులైన లబ్ధిదారులు ఏడో తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇప్పటికే దరఖాస్తులు తక్కువ మంది నమోదు చేసుకొని ఉన్నారని, ఆసక్తి గలవారు శుక్రవారం సాయంత్రం లోగా దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

ప్రధానమంత్రి సూర్య ఘర్ పై అవగాహన

ప్రజాశక్తి-ఉదయగిరి: ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకంపై విద్యుత్ అధికారులు డివిజన్ పరిధి లోని సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఇ విజయన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం పై సిబ్బంది విస్తత ప్రచారం చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించాలని గురువారం ఆయన ఉదయగిరి పట్టణంలోని అన్నపూర్ణ కాంప్లెక్స్ లో ఉన్న విద్యుత్ కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఆత్మకూరు డిఈఈ ఐ శ్రీనివాసులు, ఎడిఎ కోటేశ్వర రావు, సిబ్బంది పాల్గొన్నారు.

పలువురు ఉద్యోగులకు సన్మానం

ప్రజాశక్తి-కావలి: సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో సంయుక్త నృత్య కళా నిలయంలో ఆ సంస్థ సభ్యులు అసిస్టెంట్ బి సి వెల్ఫేర్ ఆఫీసర్ గా ప్రమోషన్ పొందిన ఎ .సాల్మన్ రాజ ప్రియని, బిసి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గా ఉద్యోగోన్నతి పొందిన వట్టి కాల.నరసింహయ్యని సంస్థ సభ్యులందురూ కలిసి ఘనంగా సన్మానించారు. అనంత రం సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో చదువు కుంటున్న పేద విద్యార్థులకు అల్పాహార భోజనం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులు గా కావలి ఇన్‌ఛార్జి బి.సి.వెల్ఫేర్ ఆఫీసర్ రవికుమార్, వార్డెన్లు, సురేంద్ర పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, PARI MADHAVI RESIDENT OF PATHURU, Ramatherdam, VIDAVALURU, Nellore District-524218. HAVE CHANGED MY NAME FROM **PARRI MADHAVI** TO **PARRI KAMAKSHI.**